క్లుప్తంగా

రామాలయంలో ప్రత్యేక పూజలు



వైరా కోదండ రామాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న గురుస్వామి

వైరా: వైరా పాతబస్టాండ్‌లోని శ్రీ కోదండ రామాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అయ్యప్ప మాలధారులు సామూహిక సహస్ర నామార్చనలు, అభిషేక పూజలు నిర్విహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీరామనేని శ్రీనివాసరావు, రామారావు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నేడు వైరా డివిజన్ సీపీఎం సమావేశం

ఏన్కూరు: మండల కేంద్రంలో గురువారం సీపీఎం వైరా డివిజన్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి నాగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 200మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి



సిద్ధారంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వల్ల సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుందని సీపీఎం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం సత్తుపల్లి మండలం సిద్ధారంలో ఐద్వా ఆధ్వర్యాన కేక్‌కట్ చేసి మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించటంలో విఫలమయ్యాయని ఆరోపించారు. రేషన్‌షాపుల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐద్వా మండల అధ్యక్షురాలు పార్వతి, లక్ష్మి, నర్సమ్మ, కిరణ్‌మయి, తిరుపతమ్మ, నాగమణి, సంయుక్త, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి జల, పుష్పాభిషేకాలు



అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా గల శ్రీహరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం గణపతిహోమం, 108 కళశాలతో అయ్యప్పస్వామికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, పుష్పాభిషేకాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాధురి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య ధూపదీప, నైవేద్యపు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బొంతు శ్రీనివాసరావు, ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, మామిళ్లపల్లి హరిబాబు, భీమిశెట్టి శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, దురిశేటి శ్రీనివాసరావు, పోలిశెట్టి శివకుమార్, డోలక్ సుబ్బారావు, సురేష్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల ఆత్మీయ పలకరింపులు..



శ్రీనిధి ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి బుధవారం చల్లగుళ్ల నర్సింహారావు నివాసంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులను కలిసి ఆత్మీయ పలకరింపులు, కరచాలనం చేశారు. డాక్టర్ మట్టా వెంకటసాయి సాత్విక్, డాక్టర్ బిందు స్రవంతిల శ్రీనిధి ఆర్థోపెడిక్, ట్రామా కేర్ ఆస్పత్రిని ప్రారంభించి జ్యోతిప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, మట్టా సత్యనారాయణ, చల్లగుళ్ల నర్సింహారావు, చలసాని సాంబశివరావు, ఉడతనేని అప్పారావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంబురాలు

ఉరకలేసిన నూతనోత్సాహం

- వాడవాడల కేక్ కటింగ్‌లు
- శుభాకాంక్షలు చెప్పుకున్న ప్రజలు
- భక్తులతో ఆలయాలు కిటకిట
- డ్రంక్‌అండ్ డ్రైవ్ పరీక్షలతో హడల్

నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి యువతి, యువకులు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ గ్రామాల్లోని పురవీధుల్లో సందడి చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగవల్లులు పలు రకాల రంగులతో అలంకరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే బుధవారం ఉదయం పలు గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: కేక్‌కట్ చేస్తున్న యువతులు



మధిర: టీచర్స్ కాలనీలో ఆకట్టుకున్న ముగ్గు



సత్తుపల్లిలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్సై నవిత



తల్లాడ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



కొణిజర్ల: తనికెళ్లలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



సత్తుపల్లిటౌన్: రంగవల్లులు వేస్తున్న మహిళలు



కల్లూరురూరల్: చెన్నూరులోని చర్చిలో స్వీట్లు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రామారావు



బోనకల్: ముష్టికుంట్లలో..



ఏన్కూరు: గార్లఒడ్డు దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఎర్రుపాలెంలో..



చింతకాని: లచ్చగూడెంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



కారేపల్లి: మాధారం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు



కొణిజర్ల: కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ రామారావు



సత్తుపల్లిరూరల్: చర్చిలో కేక్‌కట్ చేస్తున్న ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్

నరసింహస్వామి అవతారంలో వేంకటేశ్వరుడు



ముదిగొండ: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం ముదిగొండ మండలంలోని ముదిగొండ, వెంకటాపురం, కమలాపురం, బాణాపురం గ్రామాల్లోని దేవాలయాల్లో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మపేటలో వెంలగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని నరసింహస్వామి అవతారంలో భక్తులు అలంకరించి పూజలు నిర్వహించారు.

సత్తుపల్లి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న పంచాయతీరాజ్ అధికారులు

సత్తుపల్లి: నూతన సంవత్సరంలో సత్తుపల్లి అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అధికారులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నిధులు లేక నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి పనుల్లో వేగం పెంచామన్నారు. వంద పడకల ఆస్పత్రి ఈ నెలలో ప్రారంభోత్సవం చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏడాదిలో కొత్తగా పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం, క్రిష్టియన్ భవనం నిర్మించటానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు.

జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ.10 లక్షలు..

ఎన్నికల్లో చెప్పినట్టుగా జర్నలిస్టుల సంక్షేమ నిధికి మొదటి ఏడాదికి రూ.5లక్షలు, రెండో ఏడాది రూ.5లక్షలు మొత్తం రూ.10 లక్షలు జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. జర్నలిస్టుల పిల్లల విద్య, వైద్యంకు ఈ నిధిని ఖర్చు చేసేలా కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది అందరం కలిసి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ దయానంద్, చెన్నారావు, అప్పారావు, సుజలరాణి, ఆనంద్‌బాబు, నీరజాదేవి, రాంబాబు, శ్రీనివాసరావు, సామేలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బోనకల్: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్, డైరీని బుధవారం మండల విద్యాశాఖాధికారి దామాల పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు డైరీ, క్యాలెండర్ దిక్సూచీగా ఉపయోగపడతాయన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించేవిదంగా కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, రంగారావు, సౌభాగ్యలక్ష్మీ, నరసింహారావు, నాగమహేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప సిద్ధికి నూతన సంవత్సరం నాంది కావాలి



తల్లాడ: క్యాలెండర్లు ఆవిష్కరించిన సినీ నిర్మాత కల్యాణ్ తదితరులు

తల్లాడ: సంకల్ప సిద్ధికి నూతన సంవత్సరం నాంది కావాలనీ ప్రముఖ సినీ నిర్మాత సి.కల్యాణ్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దాసరి నారాయణరావు, దాసరి పద్మ మెమోరియల్ నీడ చారిటబుల్ ట్రస్ట్, మండలంలోని అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మస్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. సినీ దర్శక, నిర్మాతలు రేలంగి నరసింహారావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణతో కలసి కళ్యాణ్ ఆవిస్కరించారు. కార్యక్రమంలో గుమ్మా నరేష్, అడపాల వెంకటేశ్వర్లు, అజయ్‌కుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన పాత పంచాయతీ కార్యాలయం



గరికపాడు పాత పంచాయతీ కార్యాలయం

వైరారూరల్: మండలంలోని గరికపాడులోని పాత పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఇది నిరుపయోగంగా ఉండడం వలన భవనం పైభాగాలు మొత్తం పెచ్చులు ఊడడమే కాకుండా భవనంపై మొలిచిన చెట్లు వృక్షాలుగా పెరిగి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యాయి. గత ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా నిరుపయోగంగా ఉన్న భవనాలను కూల్చి వేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గరికపాడు పంచాయతీలో సుమారు ఆరేడేళ్ల కిందట కొత్త పంచాయతీ కార్యాలయం నిర్మించి పల్లె పాలన మొత్తం అక్కడి నుంచే నిర్వహిస్తున్నప్పటికీ పాలకులు, అధికారులు శిథిలావస్థలో ఉన్న పాత పంచాయతీ కార్యాలయంపై దృష్టి సారించడం లేదు. స్థానిక ప్రజలు నిత్యం పాత కార్యాలయం వద్ద ఖాళీ సమయంలో అరుగు మీద సేదతీరుతున్న నేపథ్యంలో ప్రమాదం ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ఈ భవనాన్ని కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ



కల్లూరులో నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కల్లూరు: సమాజసేవలో మార్గదర్శకుడైన సాధిక్ అలీ స్థాపించిన తోపుడుబండి ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో వెలుగు నింపుతుంది. వారి ఆత్మీయమైన సేవా యజ్ఞం భార్య ఉషాదయాల్ నేతృత్వంలో మరింత కొనసాగుతుంది. బుధవారం కల్లూరు పట్టణంలోని డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఆస్పత్రి రోడ్, డాక్టర్ సోమలింగారెడ్డి ఆస్పత్రి రోడ్, వేణుగోపాలస్వామి వీధి, పీవీరావు నగర్, అంబేడ్కర్ నగర్, ఖాన్‌ఖాన్‌పేటలో నిరుపేద మహిళలకు, వృద్ధులకు రూ.25 వేల విలువైన దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దయాల కిషోర్ దత్, సుజాత, షారుక్, అస్మ, గౌరి శంకర్, మాదిరాజు లక్ష్మణరావు, అఫ్రోజ్, నజీర్, ఇజహార్, యేసు, మేరీగోల్డ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీసీసీ అధ్యక్షుడికి జన్మదిన వేడుకలు



వైరాలో కేక్ కట్ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్

వైరా: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలను బుధవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హరి హర సుత అయ్యప్ప క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దుర్గా ప్రసాద్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య, బోళ్లగంగారావు, పమ్మి అశోక్, పణితి శ్రీను, నాగేశ్వరరావు, చంద్రశేఖరరెడ్డి, రామకృష్ణ, రషీద్, వీరయ్య, బుజ్జి, దర్గా, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత.. అందరి బాధ్యత



మధిర: మాట్లాడుతున్న ఆర్టీసీ ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర



వైరా: రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంవీఐ వర ప్రసాద్

మధిర: మద్యం సేవించి వాహనం నడపకూడదని, రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని టీఎస్ఆర్టీసీ ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర, మధిర డిపో మేనేజర్ డి.శంకర్ రావు తెలిపారు. మధిర డిపోలో బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు మీద పాదచారులను గమనిస్తూ వాహనం నడపాలని సూచించారు. ఈ ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మెకానికల్ సూపర్వైజర్ జీవీ రావు, టీసీఎస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైరా: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వైరా ఎంవీఐ వరప్రసాద్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను బుధవారం వైరాలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం ఎట్టి పరిస్థితుల్లో నడపొద్దన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహనాల డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి, ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: అతివేగం ప్రమాదకరమని.. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలను పాటించటం అందరి బాధ్యత అని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు సుబ్బారావు, తిరుపతయ్య, వీబీఓ కిన్నెర ఆనంద్, ఉద్యోగులు పాల్గొన్నారు.